డీపీఆర్ఓ విష్ణువర్ధన్‌కు సన్మానం

నవతెలంగాణ-తలమడుగు



డీపీఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన ఎల్చల విష్ణువర్ధన్‌ను విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా భూమారెడ్డి మాట్లాడుతూ అంచెలంచెలుగా ఎదిగి మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. నాయకులు, అధికారులు ప్రజలకు సేవ చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అయ్యన్న, గంగాధర్, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా భూమిపూజ

నవతెలంగాణ - బెజ్జూర్



అక్షయ తృతీయను పురస్కరించుకొని యోగేశ్వర కృషి గ్రామమైన ఎలుకపెల్లిలో శనివారం స్వాధ్యాయ పరివార్ ఆధ్వర్యంలో శనివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం శోభాయాత్ర నిర్వహించి యోగేశ్వర క్షేత్రంలో వ్యవసాయ పనిముట్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రైతులు అరకలు పట్టి భూమిని చదును చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం అక్షయ తృతీయ రోజు యేగేశ్వర కృషి క్షేత్రంలో వ్యవసాయ పనులను ప్రారంభించిన తర్వాత తమతమ చేన్లలో వ్యవసాయ పనులను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా స్వాధ్యాయ పరివార్ తెలిపారు. భక్తికి కొత్త నిర్వచనాన్ని పాండురంగ శాస్త్రి చూపించారని, ఆ మార్గంలో తామంతా నడుస్తామని వారు తెలిపారు.

బ్యాంక్ మేనేజర్‌పై చర్యకు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కోసిని-చింతగూడ యూనియన్ బ్యాంక్ మేనేజర్‌పై చర్య తీసుకోవాలని బ్యాంక్ ఖాతాదారుడు, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు జి పూర్ణచందర్‌రావు శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గత నెల 23న తాను బ్యాంక్‌లో రూ.2,41,130 చెక్ డిపాజిట్‌కు ఇవ్వగా 25 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు తన ఖాతాలో డబ్బులు జమకాలేదని, ఈ విషయమై బ్యాంక్ మేనేజర్‌ను కలిసి అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. మేనేజర్ ప్రవర్తనతో తనలాంటి ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని, సదరు మేనేజర్‌పై చర్య తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఉచిత అంబలి ప్రారంభం



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తా వద్ద రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి వివిధ పనులకు వస్తున్న ప్రజల కోసం, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు నెలల పాటు ఈ అంబలి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వేసవి తాపం ఎక్కువగా ఉండటం వల్ల రసాయనిక కూల్ డ్రింక్స్ తాగటం కంటే అంబలి ఆరోగ్యానికి ఎంతో మేలు అని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు వీరమల్ల హరిగోపాల్, నాయకులు కిషన్, గుండా ప్రభాకర్, వేముల మధు, గడికొప్పుల చంద్రమౌళి, శివశంకర్, ముష్కమ్ గంగన్న, పాంచాల రమేష్, మోటపలుకుల రమేష్, ఎగ్గడి నాగరాజు, గడమల్ల చంద్రయ్య, బియ్యాల లచ్చన్న, వొడ్నాల శ్రీరామ్ పాల్గొన్నారు.

ఆప్తాల్మిక్ అసిస్టెంట్లను పూర్తిస్థాయిలో కొనసాగించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కంటి వెలుగులో పనిచేసిన ఆప్తాల్మిక్ అసిస్టెంట్లను పూర్తిస్థాయిలో కొనసాగించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంటి వెలుగు రెండు విడతల్లో తాము ఎంతగానో సేవలు అందించామన్నారు. 20 సంవత్సరాలుగా ప్రభుత్వ విభాగంలో పని చేస్తున్నప్పటికీ గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో తమను పూర్తిస్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో ఎన్నో రకాల అవకాశాలు వస్తున్నప్పటికీ ప్రభుత్వ హామీపై నమ్మకంతో పని చేస్తున్నామని తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. ఈ నెల 24 నుండి విధులు బహిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, ఉపాధ్యక్షులు స్నేహ, సెక్రెటరీ తరుణ్, నాయకులు దేవత, సాయికిరణ్, రాకేష్ పాల్గొన్నారు.

ఆర్‌కె-1ఎ గనిని సందర్శించిన జీఎం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఆర్‌కె-1ఏ గనిని శనివారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మొట్ట మొదటిసారిగా గనికి విచ్చేసిన సందర్భంగా ఆర్‌కె1ఏ మేనేజర్ శ్రీధర్‌రావు, యూనియన్ నాయకులు మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, ఇంజనీర్ ఏజీఎం నాగరాజు, సేఫ్టీ ఆఫీసర్ జయంత్, సంక్షేమ అధికారి శ్రీనివాస్, టీబీజీకేఎస్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ దంపతులు చునార్కార్ లక్ష్మీ, రాందాస్ ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజున రాజధానిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై గాయపడగా ఎమ్మెల్యే ఆత్రం సక్కు శనివారం వారింటికెళ్లి పరామర్శించారు. ప్రమాదనికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మల్లేష్, రాపర్తి కార్తీక్ ఉన్నారు.

టార్గెట్ మే 15..!

- కొనసాగుతున్న మన ఊరు- మన బడి పనులు
- ఆలోపు పూర్తికి లక్ష్యం నిర్దేశించిన అధికారులు
- సర్కారు బడులకు సమకూరుతున్న హంగులు
- వచ్చే ఏడాది మరో 30శాతం పరిగణలోకి



సర్కారు బడులను సర్వాంగ సుందరంగా తీర్చదిద్దడంతో పాటు మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న మన ఊరు- మన బడి పనులు ఓ కొలిక్కి వస్తున్నాయి. నిర్దేశించిన లక్ష్యంలో ఇప్పటి వరకు 60బడులు వందశాతం పూర్తి కాగా మిగితా వాటిని మే 15తేదీలోపు పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది. వచ్చే విద్యా సంవత్సరం బడులు తెరిచేలోగా అన్ని హంగులు సమకూర్చాలని స్పష్టం చేశారు. దీనికనుగుణంగా అధికార యంత్రాంగం ఉరుకులు..పరుగులు పెడుతోంది. పనుల్లో ఇప్పటికే జాప్యం జరగ్గా.. కనీసం ఈ వేసవి సెలవులు పూర్తయ్యేలోగా అన్నింటినీ పూర్తిచేసేందుకు సన్నద్ధమవుతున్నారు. మరోపక్క పూర్తయిన వాటిలో అన్ని రకాల సౌకర్యాలు సమకూరడంతో సర్కారు బడులు నూతన కళను సంతరించుకున్నాయి. ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యం పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలో మరో 30శాతం బడులను ఎంపిక చేసి అభివృద్ధి చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

సర్కారు బడులు అనగానే తొలుత సౌకర్యాల లేమి గుర్తుకొస్తుంది. పేద పిల్లలు అధికంగా చదివే ఈ బడులు మౌళిక వసతుల కొరతతో సతమతమవుతున్నాయి. నాణ్యమైన ఉపాధ్యాయులు ఉన్నా..బోధనకు అవసరమైన అనుకూల వాతావరణం, అవసరమైన గదులు లేకపోవడం, ఫర్నీచర్, విద్యుద్దీకరణ తదితర సమస్యలు వెంటాడేవి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మనబడి- మన బస్తీ అనే కార్యక్రమం రాష్ట్రంలో వచ్చే మూడేండ్లలో అన్ని సర్కారు బడులను అభివృద్ధి చేయాలని భావించింది. ఇందుకు సుమారు రూ.7కోట్లను కేటాయించింది. ప్రతి ఏటా 30శాతం బడులను పరిగణలోకి తీసుకొని 12అంశాల్లో మౌళిక వసతులు కల్పించాలని కార్యాచరణ రూపొందించింది. విద్యుత్, తాగునీరు, మైనర్, మేజర్ రిపేరింగ్, డైనింగ్‌హాల్, కాంపౌండ్‌వాల్, కిచెన్‌షెడ్లు, టాయిలెట్లు, గ్రీన్‌చాక్‌బోర్డులు, డ్యూయెల్‌డెస్కులు, ఫర్నిచర్, పేయింటింగ్‌తో పాటు సమకూర్చాల్సి ఉంటుంది.

60బడులు వందశాతం పూర్తి

ఆదిలాబాద్ జిల్లాలో తొలి విడత 237 పాఠశాలలను ఈ కార్యక్రమం కింద అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందుకు రూ.30లక్షల లోపు పనులను ఎస్ఎంసీలకు, అంతకంటే ఎక్కువ నిధులు కలిగిన బడులను టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించారు. ఇప్పటి వరకు 60పాఠశాలల్లో వందశాతం అన్ని రకాల సౌకర్యాలు పూర్తిచేశారు. మిగితా 50పాఠశాలల్లో పనులు పూర్తికాగా పేయింటింగ్ వేయాల్సి ఉంది. వీటిని ఈ నెల 30వ తేదీలోపు పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశించగా.. మిగితా పనులు కొనసాగుతున్న బడులను మే 15తేదీలోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. దీంతో విద్యాశాఖాధికారులు రోజువారీగా పనులను పర్యవేక్షిస్తూ నివేదికలు తయారుచేస్తున్నారు. ఈ బడుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.87కోట్లు అంచనా వేయగా ఇప్పటి వరకు రూ.15కోట్ల చెల్లింపులు చేసినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. మొదట్లో బిల్లులు చెల్లింపులు జాప్యమవుతాయని ఈ పనులను చేపట్టేందుకు గుత్తేదారులు, ఎస్ఎంసీలు ముందుకు రాలేదు. ఈ సమస్యను గుర్తించిన అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా.. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా అధికారులు దృష్టిసారించడంతో ఆయా చోట్ల పనులు కొనసాగుతున్నాయి.



సరికొత్త సౌకర్యాలు

ప్రభుత్వ పాఠశాలల్లో సరికొత్త సౌకర్యాలు అందుబాటులోకి వస్తుండటంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నూతన గదుల నిర్మాణం, డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం తదితర సౌకర్యాలు సమకూరుతున్నాయి. దీంతో వచ్చే ఏడాది సర్కారు బడుల్లో ప్రవేశాలు పెరిగేందుకు కూడా ఆస్కారం ఉంటుంది. సర్కారు బడుల్లోనూ ఆంగ్ల మాధ్యమం అందుబాటులోకి రావడం..ప్రయివేటులో అధిక ఫీజుల కారణంగా తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతుండటంతో అనేక మంది సర్కారు బడుల వైపు చూస్తున్నారు. తాజాగా నాణ్యమైన ఉపాధ్యాయులతో పాటు మౌళిక వసతులు కూడా సమకూరడంతో రానున్న రోజుల్లో సర్కారు బడులకు మంచి రోజులు వస్తాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది నిర్దేశించిన పనులు పూర్తికాగానే వచ్చే ఏడాదిలో చేపట్టే బడులను ఎంపిక చేయనున్నారు. వాటిలోనూ ఇదే మాదిరి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతారు.

నిర్దేశించిన గడువులోపు పూర్తి

నారాయణ, సెక్టోరల్ అధికారి, ఆదిలాబాద్



జిల్లాలో మన ఊరు- మనబడి పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఇప్పటికే పూర్తయిన వాటిలో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాం. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు కొనసాగుతున్న పనులను సైతం నిర్దేశించిన గడువులోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటాం. రానున్న ఏడాదిలో మరో 30శాతం బడులను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తాం.

లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ - మంచిర్యాల



మంచిర్యాల :

ప్రపంచ విప్లవకారుల్లో లెనిన్ స్థానం మరువలేనిదని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్ అన్నారు. లెనిన్ 152వ జయంతిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిస్టు మహోనేత లెనిన్ అని, మార్క్సిస్టు, సోషలిజాన్ని ఆచరణలో చూపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సోవియట్ యూనియన్ ద్వారా రష్యాలో విప్లవం తీసుకొచ్చి ఆర్థిక అసమానతలు లేని ప్రపంచానికి చూపించిన వ్యక్తి అని తెలిపారు. లెనిన్ స్ఫూర్తితో భగత్‌సింగ్ భారత స్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడని గుర్తు చేశారు. దేశ ప్రజలను కలిచివేసిన జలియన్ వాలాబాగ్ ఘటన గురించి లెనిన్ చాలా దిగ్భ్రాంతి వ్యక్త చేశారని, భారత స్వాతంత్ర ఉద్యమకారులకు అండగా నిలిచారని తెలిపారు. లెనిన్ పోరాటాల స్ఫూర్తితో దేశంలో సోషలిజం కోసం యువత ముందుకు రావాలని కోరారు.

నస్పూర్ : లెనిన్ 153వ జయంతిని విద్యానగర్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నస్పూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బండి సత్యనారాయణ, ఈదునూరి అభినవ్, మండల నాయకులు రాకేష్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ :

సమ్మె శిబిరంలో లెనిన్ జయంతి వేడుకలు

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్‌లో చేపడుతున్న ఐకేపీ వీఏఓల సమ్మె శిబిరంలో శనివారం లెనిన్ 153వ జయంతి వేడుకలను నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ సరైన ఎత్తుగడల ద్వారా రష్యాలో విప్లవాన్ని చేపట్టిన విప్లవయోధుడు లెనిన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఓలు అంకయ్య, చిట్యాల సురేష్, చందు, మోహన్, శ్రీనివాస్, వనిత, పొన్న గీత, సంధ్య, జాడి ధన్‌రాజ్, కళ్యాణి, రజిత, అంజలి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని నంబాల గ్రామంలో ఇటీవల షార్ట్‌సర్క్యూట్‌తో పూదరి రాజయ్య ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న అనిల్ అన్న యువసైన్యం ఫౌండేషన్ చైర్మన్ జువాజీ అనిల్‌గౌడ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కార్తీక్, గోలేటి మాజీ ఎంపీటీసీ సురేందర్ రాజు, ఎర్రం తిరుపతి, దేవరకొండ సంతోష్, సురేష్, సంజయ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్లకు శిక్షణా తరగతులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో కండక్టర్లకు శిక్షణా తరగతులను శనివారం ప్రారంభించారు. మొదటి రోజు రీజినల్ మేనేజర్ కె. జానీరెడ్డి శిక్షణా తరగతులను ప్రారంభించి కండక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇందులో కండక్టర్లకు వృత్తి నైపుణ్యాలు, నాణ్యమైన సేవలు, ప్రయాణికులతో మర్యాదగా మెలగడం తదితర అంశాలపై బోధించారు. ప్రయాణికులను ఆకర్షించే విధంగా వృత్తిలో మెళకువలు నేర్చుకుంటూ రాణించే విధంగా, బస్సు ఎక్కే వారితో మర్యాదగా మాట్లాడాలని పేర్కొన్నారు. ఆర్టీసీ సేవల గురించి తెలపాలన్నారు. మహిళలు, వృద్దులు, బస్సు ఎక్కే సమయంలో వారిని సహకరించి గమ్యం చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్(ఎం) యం.సురేష్ చౌహన్, ఆదిలాబాద్ డిపో మేనేజర్ కె.కల్పన పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదిగేందుకే వృత్తి శిక్షణ

- సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపరాణి దేవేందర్

నవతెలంగాణ - రెబ్బెన

మహిళలు స్వశక్తితో ఎదిగేందుకే వృత్తి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూపరాణి అన్నారు. శనివారం బెల్లంపల్లి ఏరియా గోలేటి జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో స్వరూపరాణి మహిళలకు వృత్తి విద్య శిక్షణ కోర్సుల సర్టిఫికేట్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి ప్రాంత మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్టు తెలిపారు. బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కొత్త కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వృత్తి శిక్షణలో నైపుణ్యం కనబరిచిన వారు స్వతహాగా వ్యాపారం ప్రారంభించేందుకు సింగరేణి సంస్థ ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు సింగరేణి సేవా సంస్థ ద్వారా పొందిన శిక్షణ, ఉపాధి పొందుతున్న వివరాలను ఒక్కొక్కరిగా సమావేశంలో వివరించారు. మాదారం, బెల్లంపల్లి, గోలేటిలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, జూట్ బ్యాగులు, బ్యూటీషియన్ కోర్సులు పూర్తిచేసిన మహిళలు, యువతులు 93 మందికి సర్టిఫికేట్‌లు అందజేశారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు, ప్రసాదిని రాజాజీ, పద్మ స్వామి, సీనియర్ సేవా సభ్యులు సొల్లు లక్ష్మి, శంకరమ్మ, సీనియర్ పర్సనల్ అధికారి జీకే కిరణ్‌కుమార్, శిక్షకులు కల్పన, రూప, సౌజన్య శారద, జాన్సీ, శ్రీదేవి పాల్గొన్నారు.



వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని బెండారా గ్రామానికి చెందిన నానయ్య తన కుమారుడు కనిపించడం లేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని ఎస్ఐ సాగర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నానయ్య చిన్న కుమారుడు ఇగురపు హరిబాబు(24) ఈ నెల 19 మధ్యాహ్నం నుండి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో హరిబాబు బ్యాగు తీసుకొని వెళ్లాడు. నానయ్య చిన్న కుమార్తె రేఖ, తమ్ముడు శంకర్ అడిగితే భూపాలపల్లికి వెళ్తున్నానని, అక్కడ ఓపెన్‌కాస్టులో ఉద్యోగం చేస్తానని చెప్పాడు. హరిబాబుకు ఫోన్ చేయగా రాత్రి 12గంటలకు ఒకసారి రింగ్ కాగా ఆ తర్వాత స్విచాఫ్ అని వస్తుంది. తండ్రి నానయ్య ఇచ్చిన మేరకు కేసు దర్యాప్తు చేస్తుననట్టు ఎస్ఐ తెలిపారు.

5వ రోజుకు చేరుకున్న వీఓఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-ఇచ్చోడ

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, నెలకు రూ.26వేల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెలో భాగంగా శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఇచ్చోడ మండల వీఓఏల అధ్యక్షుడు తోగటి లక్ష్మణాచారి అధ్యక్షన సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా కార్యదర్శి శైలేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఐడి కార్డులు ఇవ్వాలని అన్నారు. ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వీఓఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏలు బరుకుంట సుభాష్, మాదవ్, మారుతి, నికిత, మారుతి, రమేష్ నాయక్, ఉదయ, పుల్లేడు భీముడు, నీరజ, అనిత పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తాంసి

వివిధ ఫోన్ యాప్‌లు ఆన్‌లైన్ మోసాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై లాల్‌సింగ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ప్రజలకు, యువకులకు, సీఈఐఆర్ యాప్‌తో పాటు యాప్ ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సీఈఐఆర్ అనే యాప్ వల్ల ఎవరైనా ఫోన్ పోగొట్టు కున్న చోరీ ఐతే పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని అన్నారు. ఈ యాప్ ద్వారా ఇతరులు మీ ఫోన్ ఉపయోగించడానికి విలుకాదని తెలిపారు. అలాగే యువకులు ఆన్‌లైన్ వీడియో కాల్స్ ఇతర వ్యక్తులు మాట్లాడి మిమ్ములను బ్లక్ మెయిల్ చేసే, ప్రమాదం ఉంటుందని అన్నారు. ఈ కేసుల్లో యువకులు ఇరుకొక్కుండ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమేష్, సంతోష్ ఉన్నారు.

ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు


ఆదిలాబాద్‌అర్బన్ : శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రామన్న


నిర్మల్‌లో..


లక్ష్మణచాంద

నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

జిల్లా కేంద్రంలో రంజాన్ పండుగను ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం రాత్రి నెలవంక దర్శనమివ్వడంతో మసీదుల్లో ఇమాంలు ఈద్‌ను ప్రకటించారు. ఇక శనివారం ఉదయం నుండే జిల్లా కేంద్రంలో రంజాన్ సందడి నెలకొంది. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు నిర్వహించిన అనంతరం ముస్లింలు పండగను ఆనందోత్సావాల మధ్య నిర్వహించుకున్నారు. పండగ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి, జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానం వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలలో భారీ ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నిర్వహించిన ఈ సాముహిక ప్రార్థనలలో ముస్లిం మత పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నమాజ్ పఠనం అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నారులు సైతం ప్రార్థనలలో సంతోషంగా పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేలాది సంఖ్యలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ఉపవాస దీక్షలు, పండుగ ప్రాశస్త్యం, పవిత్ర ఖురాన్ పఠనంపై జామా మసీద్ ఇమామ్‌లు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, నాయకులు యూనుస్ అక్బాని, ఖయ్యుం, తదితరులను ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

లక్ష్మణచాంద:రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్ రెడ్డి, ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, డీసీసీబీ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కేశం రమేష్, ప్రజా ప్రతినిధులు మసీద్‌ల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. మునిపల్లి మాజీ సర్పంచ్ సయ్యద్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు సిరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్‌ల ఆధ్వర్యంలో ఆయా మసీద్‌లలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు మాజీ సర్పంచ్ సయ్యద్ తెలిపారు.

ఖానాపూర్ :సర్వమత నిలయంగా తెలంగాణ రాష్ట్రం వర్ధిల్లుతుందని ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రధాన మసీద్ ఆవరణలో రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజుల నుండి పవిత్రంగా కఠిన ఉపవాస దీక్షలు చేసి మానవ దైవ సంబంధాలను వ్యక్తం చేస్తూ, సోదర భావంతో నేడు తెలంగాణ రాష్ట్రంలో పండుగ నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఖానాపూర్ పట్టణంలో ఈద్గా నిర్మాణం కోసం 2 ఎకరాల భూమిని కేటాయించటం జరుగుతుందని అన్నారు. రంజాన్ పండుగ అందరికి సంతోషాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, మాజీ జెడ్పీటీసీ రాము నాయక్, ప్రదీప్, కౌట మహేష్ నాయకులు పాల్గొన్నారు.

కడెం :మండల కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు శనివారం భక్తి శ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు ముబారక్ తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి:మండలంలోని ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగను ముస్లిం, హిందు ప్రజలు సైతం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఈ రంజాన్ వేడుకలో పీఏసీఎస్ చైర్మెన్ మారుతీ డోంగ్రే, స్థానిక మాజీ సర్పంచ్ కోరెంగా సుంకట్‌రావ్, శంకర్‌గూడలో శ్యామ్, బాలాజీలు ముస్లింలను కలిసి ఆలింగనం చేసుకుని రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు వేకువజామునే కొత్త బట్టలు వేసుకొని హీరాపూర్‌లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

గుడిహత్నూర్:రంజాన్ పండుగను శనివారం ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. నెల రోజులు పాటు ఉపవాస ప్రార్థనలు చేసిన ముస్లింలు పవిత్ర రంజాన్ సందర్భంగా కొత్త వస్త్రాలు ధరించి ఉదయం నుంచి మసీదులు, దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, ఎఐసీసీ సభ్యుడు డాక్టర్ నరేష్ జాదవ్, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కుభీర్:మండలంలోని పార్డి(బి), పల్సి, గోడపూర్, సోనారితో పాటు ఆయా గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ఎంతో నియమనిబంధనలతో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి అనంతరం ఉదయం ఆయా గ్రామంలో ముస్లిం యువకులు ప్రతి ఒక్కరూ గ్రామంలో ఉన్న ప్రార్థన మందిరలో ముస్లిం మాత పెద్దలచే ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి ముస్లింలు ప్రత్యేకంగా తయారు చేసిన సెమియాలు అందించారు. దీంతో మండల బీఆర్ఎస్ నాయకులు ఎన్నిల అనిల్, తూము రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్, పీఏసీఎస్ చైర్మెన్ గంగాచరణ్, వైస్ ఎంపీపీ మోహియోద్దీన్ లతో పాటు మండల నాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

నిర్మల్:రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో ముస్లింలు శనివారం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చించోలి(బి) సమీపంలోని ఈద్గాలో ముస్లింలతో కలిసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, డీసీసీబీ మాజీ చైర్మెన్ కోరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మెన్ ధర్మాజీ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక రమణ, పట్టణ ఉపాధ్యక్షులు నామెడ గజేందర్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవర రాఘవేందర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ముస్లింలు ఉన్నారు.

దిలావర్‌పూర్:రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో శనివారం ముస్లింలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు చేసేందుకు పెద్ద సంఖ్యలో ముస్లింలు తరలివచ్చారు. అలాయ్ బలాయ్ చేసుకొని రంజాన్ ఈద్ ముభారక్ అంటూ ఒకరికొకరు తెలియజేసుకున్నారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు నాయకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, ఎంపీటీసీ దొడ్డికింది గంగవ్వ ముత్యంరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ రమణారెడ్డి, నాయకులు ధనె రవి, నవీన్ రెడ్డి, సప్పల రవి, యోగేందర్, కుంట గంగాధర్ పాల్గొన్నారు.

నార్నూర్:రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు తాడిహత్నూర్, నాగల్‌కొండ తదితర గ్రామాల్లో ముస్లింలు భేద బావం లేకుండా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. మజీద్ దర్గాలో ప్రత్యేకంగా నమాజ్ ప్రార్థనలు చేశారు.

సిరికొండ:ముస్లింల పవిత్ర దినం రంజాన్ పండుగ వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం మసీద్ వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ సభ్యులు వెన్నెల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు హాజరై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, మైనార్టీ చైర్మెన్ రంజాన్, జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మెన్ ప్రవీణ్, లక్ష్మణ్, గంగాధర్, రాము, నాగు పాల్గొన్నారు.

తలమడుగు:రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని ఉండం గ్రామంతో పాటు ఇతర గ్రామాల్లోని ముస్లింలకు శనివారం జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఉండం గ్రామంలో ముస్లిం కుటుంబాలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి అన్నదమ్ముల్లా ఉండటం ఆనందంగా ఉందని అన్నారు. జెడ్పీటీసీ వెంట కాంగ్రెస్ మండల కన్వీనర్ కళ్యాణం రాజేశ్వర్, మండల ఎస్సీ సెల్ నాయకులు నెట్టడి అశోక్, మండల మైనార్టీ నాయకుడు లతీఫ్, అంజోత్, అప్సర్, దేవన్న, లస్మన్న, వెంకట్‌రెడ్డి, విలాస్ యాదవ్, వెంకట్ యాదవ్, ముస్లింలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

అదిలాబాద్‌టౌన్:ముస్లింల ప్రధాన పండుగల్లో ఒకటైన ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండగ వేడుకల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంలో శనివారం ఉదయం జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో సాజిద్ ఖాన్ తన సోదరుడు, పిల్లలతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను చేశారు. అనంతరం ఈద్గా మైదానం వద్ద పలువురిని కలుసుకొని ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ మేరకు సాజిద్‌ఖాన్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఈద్ ముబారక్ తెలియజేశారు. భారత దేశంలో హిందూ, ముస్లిం, సిఖ్, ఈసాయి అందరూ కలిసిమెలిసి అన్ని మతాల పండుగలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేసినట్టు పేర్కొన్నారు.

ఈద్ ముబారక్ తెలిపిన మాజీ మంత్రి...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి రామచంద్రారెడ్డి ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంకు పెద్దఎత్తున తరలివచ్చిన ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాజీ మంత్రి ఈద్గా మైదానం వద్ద పలువురు ముస్లింలను కలుస్తూ ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేశారు. అటు పలువురు ముస్లిం నాయకులు పార్టీలకు అతీతంగా రామచంద్రారెడ్డిని కలిసి ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఇచ్చోడ:మండల కేంద్రంలోని స్థానిక ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ సందర్భంగా మౌలానా ముక్తార్ ఆలం, మౌలానా ముజాబుర్ రహ్మాన్‌ల ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టిన సీఐ, ఎస్సైలకు మైనార్టీ పెద్దలు, యువకులు ధన్యావాదాలు తెలిపారు.


ఇంద్రవెల్లి


తలమడుగు


దిలావర్‌పూర్

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు



నవతెలంగాణ-జైనథ్

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మన బడిలో అభివృద్ధి చేసి, అన్ని మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం మండలంలోని కరంజి(కె) గ్రామంలో మన ఊరు మన బడి భాగంగా ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలనే సదుద్దేశంతో సీఎం కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులతో విద్యార్థులు బాగా చదువుకొని రాణించి వారి తల్లిదండ్రులకు, దేశానికి పేరు తేవాలనే సదుద్దేశంతో ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్సెకొట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా బీసీ నాయకులకు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలి



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా బీసీ నాయకులకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉన్న కార్పొరేషన్ చైర్మెన్ పదవిని ఇవ్వాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. శనివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 2014లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత గాని ఇటు 2016 లో నిర్మల్ జిల్లా ఏర్పాటు చేసిన తరువాత గాని జిల్లాలో ఉన్న ఏ ఒక్క బీసీ నాయకుడికి కూడా రాష్ట్ర స్థాయిలో ఉన్న కార్పొరేషన్ చైర్మెన్ పదవిని తెలంగాణ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికే పక్క జిల్లాలలో ఉన్న వ్యక్తులకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చారని అన్నారు. నిర్మల్ జిల్లాకు ఇవ్వలేదని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా బీసీ నాయకులకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్రం మొత్తంలోనే బీసీ ప్రజలు అత్యధికంగా ఉన్న జిల్లాగా నిర్మల్ జిల్లా ముందు ఉందని, అయినప్పటికి బీసీ నాయకులకు కార్పొరేషన్ పదవులు ఇవ్వడం లేదని అన్నారు. సమావేశంలో జిల్లా కోకన్వీనర్లు కత్రోజ్, అశోక్ చారి, కొట్టురి కిషన్, గౌరవ సలహాదారులు ఖమ్మం నర్సిములు పాల్గొన్నారు.

ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలి



నవతెలంగాణ-నిర్మల్

ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ జానీరెడ్డి అన్నారు. నిర్మల్ ఆర్టీసీ కండక్టర్ల శిక్షణ తరగతుల శిబిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.బస్సులో ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా ఉండాలని అన్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కు సమయంలో మర్యాద పూర్వకంగా బస్‌లోకి ఆహ్వానించాలని అన్నారు. ప్రయాణికులు పదే పదే ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించేలా చూడాలని అన్నారు. ఏ ఒక్క ప్రయాణికుడు ప్రయివేట్ వాహనాల్లో ప్రయాణించకుండా సంస్థను అభివృద్ధి పథంలో నడపాలని అన్నారు. కండక్టర్, డ్రైవర్‌లు సంస్థకు వెన్నుముకని అన్నారు. అనంతరం ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్.సాయన్న సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, కండక్టర్ లు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఘనంగా లెనిన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఖానాపూర్

లెనిన్ చూపిన బాటలో ముందుకు సాగాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య అన్నారు. శనివారం లెనిన్ 153వ జయంతి వేడుకలను ఖానాపూర్‌లోని విద్యానగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందిరామయ్యా మాట్లాడుతూ రష్యా విప్లవనాయకుడు, కమ్యూనిస్టు రాజకీయవేత్త 1917లో జరిగిన అక్టోబర్ విప్లవ నాయకుడు దేశానికి మొదటి అధినేత లెనిన్ అని అన్నారు. లెనిన్‌కు విప్లవ జోహార్లు అర్పించారు. ప్రపంచ విప్లవాలకు దిక్సూచిగా నిలిచాడని లెనిన్ అందించిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మండల నాయకులు జక్కుల రాజన్న, భగవంత్‌రావు, గోనె లచ్చన్న, ప్రేమ్, సుభాష్, లింగన్న, శంకర్ పాల్గొన్నారు.

నేడు గురుకుల పాఠశాల ప్రవేశపరీక్ష

నవతెలంగాణ-ఇచ్చోడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశ పరీక్షలో భాగంగా ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని ఆర్సీఓ గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలోని ప్రతి పరీక్ష గదులను పరిశీలించారు. ఫ్యాన్, బెంచీలు సరిగా లేని వాటిని సరిచేయాలని కోరారు. విద్యార్థులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇచ్చోడ గిరిజన బాలుర పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో 284 మంది హాజరు కాబోతున్నాట్లు తెలిపారు. విద్యార్థులు పెన్ను, పెన్సిల్, ఎరేజర్ తీసుకుని ఉదయం 9.00 గంటలకు పరీక్ష కేంద్రానికి చేసుకోవాలని సూచించారు. పరీక్ష సమయం ఉదయం 11 గంటల నుండి ఒంటి గంట వరకు ఉంటుందన్నారు.

రుయ్యాడిలో సేమియాల పంపిణీ



నవతెలంగాణ-తలమడుగు

రంజాన్ పండుగను పురస్కరించుకొని రుయ్యాడి గ్రామంలో హస్సేన్, హుస్సేన్ సవారి బంగ్లా వద్ద శనివారం విజయ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి గ్రామస్తులకు సేమియాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గ్రామస్తులందరం కలిసి ప్రతి పండుగను ఐకమత్యంగా నిర్వహించుకుంటామని అన్నారు. గ్రామస్తుల ఐక్యమత్యంతోనే ప్రతి ఏటా నిర్వహించుకునే మొహరం పండుగను ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. అన్ని కులమతాలు కలిసి ఉంటేనే దేశం శాంతియుతంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతారెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు నిమ్మల సుదర్శన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, గంగాధర్, గణపతి, రామకృష్ణ, లస్మన్న, గంగన్న, సుభాష్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

27వ రోజుకు చేరిన దళిత రైతు నిరవధిక ధర్నా

నవతెలంగాణ-నిర్మల్

అబ్దుల్లాపూర్ వీడీసీ ద్వారా కబ్జాకు గురైన భూమిని దళిత రైతు కోబ్బనోళ్ల గంగన్నకే ఇవ్వాలని జరుగుతున్న నిరవధిక ధర్నా శనివారం నాటికి 27వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కోబ్బనోళ్ల గంగన్న మాట్లాడారు. పాలకుల, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తన కుటుంబాన్ని వదిలి 27 రోజులుగా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కలెక్టర్, భూమిని సర్వే చేయడం కోసం ఏడీని పంపారని, కానీ సమస్యను పరిష్కరించలేదని అన్నారు. సాగులో ఉన్న ఐదు ఎకరాల పట్టా భూమిని ఇవ్వాలని, భూమిని కబ్జా చేసి తన కుటుంబానికి నష్టం చేసిన అబ్దుల్లాపూర్ గ్రామ వీడీసీ, సర్పంచ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికవర్గ విముక్తి ప్రధాత లెనిన్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

కార్మిక వర్గాన్ని రాజ్యధికారంలోకి తెచ్చి, ప్రపంచానికి మరో కార్మిక కొత్త లోకాన్ని పరిచయం చేసిన మహా వ్యక్తి లెనిన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. శనివారం లెనిన్ 153వ జయంతిని పురస్కరించుకొని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ రాజరిక వ్యవస్థను కూల్చి, కార్మికవర్గాన్ని రాజ్యాధికారంలోకి తెచ్చి, ప్రపంచానికి ఒక కొత్తలోకాన్ని పరిచయం చేసిన మహా విప్లవకారుడు లెనిన్ అని అన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థనే శాశ్వతమని విర్రవీగిన పెట్టుబడి దారి వ్యవస్థకు ప్రత్యామ్నాయ వ్యవస్థ సోషలిజం అనేది ఒకటి ఉందని రుజువు చేసిన వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. సోషలిజం అజేయం అని వెలిగెత్తి చాటిన విప్లవ యోధుడు లెనిన్ అని పెట్టుబడి దారీ వ్యవస్థ దోపిడీ, అసమానతలను పెంచి పోషించే వ్యవస్థ అని పేర్కొన్నారు. సోషలిజంలో సంపద ప్రజలందరికీ సమానంగా పంచబడుతుందని పెట్టుబడిదారి వ్యవస్థలో సంపద కొంతమంది దగ్గర మాత్రమే పోగు చేయబడుతుందని చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థ వల్ల కోట్లాది మంది నిరుపేదలు, నిరుద్యోగులు తయారు అవుతారని అందుకు మంచి ఉదాహరణగా దేశంలో అదానీ, అంబానీ ఆస్తులు పెరగడమేనన్నారు. మరోపక్క ఆకలి సూచీలో దేశం 106వ స్థానంలో ఉండటమే అందుకు నిదర్శనమని తెలియజేశారు. పెట్టుబడి దారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం సోషలిజమేనని తేల్చి చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు లెనిన్ స్పూర్తితో పనిచేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్.మంజుల, నాయకులు ధొనిపెల్లి స్వామి, కే.ఆశన్న, తానుష్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పాలిటెక్నిక్‌లో ప్రవేశం పొందేందుకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొత్తవార్ రాజేశ్వర్ అన్నారు. తెలంగాణ ఆర్యవైశ్య టీచర్స్ అసోసియేషన్ (టాటా) ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని వినాయకచౌక్ శ్రీసరస్వతి శిశు మందిర్‌లో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆయన శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పెద్దలతో కలిసి మొదట రిబ్బన్ కట్‌చేశారు. ఈ సందర్భంగా కొత్తవార్ రాజేశ్వర్ మాట్లాడుతూ నిష్ణాతులైన విషయ నిపుణులచే తరగతులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులంతా క్రమం తప్పకుండా తరగతులకు హాజరై ప్రవేశ పరీక్షలో మంచిర్యాంకులతో ఉత్తీర్ణత సాధించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించడం పట్ల తెలంగాణ ఆర్యవైశ్య టీచర్స్ అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ శిక్షణ తరగతులు మే 15 వరకు కొనసాగుతాయని సంఘం అధ్యక్షులు డి. వెంకన్న పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు బాశెట్టి సంజయ్, పట్టణ అధ్యక్షులు పాల శివకుమార్ శిక్షణ శిబిరం ఇన్‌చార్జీలు పాల్దె ప్రసాద్, రాజేశ్వర్, విషయ నిపుణులు శ్రీనివాస్, పండరి, చంద్రశేఖర్, మహేష్, అజయ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో వలస కూలీ మృతి

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని స్టేషన్ పెద్దనపల్లిలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిశ్వనాథ్ బాస్కె(38) అనే వలస కూలీ గుండెపోటుతో మృతి చెందినట్లు కాసిపేట ఎస్సై గంగారాం తెలిపారు. స్టేషన్ పెద్దనపల్లి శివారులో సీ5 కంపెనీకి చెందిన పనులు నడస్తుండగా వలస కూలీగా వచ్చిన బిశ్వనాథ్ బాస్కె రాత్రి భోజనం చేసి పడుకోగా శనివారం తెల్లవారుజామున సమయంలో నీళ్లు తాగి గుండె దగ్గర నొప్పి వస్తుందని చెప్పి కింద పడిపోయి అక్కడికక్కడే మీతి చెందినట్లు వివరించారు. ఈ మేరకు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

కాసిపేట-2 గనిపై సన్మానాలు

నవతెలంగాణ-కాసిపేట



మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గనిపై ఏరియా సేఫ్టీ ఆఫీసర్ బి.ఓదేలు ఈ నెల ఉద్యోగ విరమణ పొందుతున్న సంధర్భంగా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. దీంతో పాటు కాసిపేట-2 గని మేనేజర్ రవీందర్ పదోన్నతిపై సేఫ్టీ ఆఫీసర్‌గా వెళ్తున్న సంధర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, సేఫ్టీ ఆఫీసర్ సంతోష్‌రావు, ఫిట్ ఇంజనీర్లు బొద్దిరెడ్డి రఘు, వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్ పాల్గొన్నారు.

ధరిత్రి బాగుంటేనే భవిష్యత్తు



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ధరిత్రి బాగుంటేనే భవిష్యత్ బాగుంటుందని రైట్ టు హెల్త్ ఫోరం, ఆర్ టిహెచ్ఎఫ్ అధ్యక్షుడు అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. శనివారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా రామాలయం సెంటర్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం ప్రతి ఇంట్లో మొక్కలు నాటుదాం మన ధరిత్రీని కాపాడుదాంమని ఆ ఫోరమ్ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రాజలింగు మాట్లాడుతూ మనం ఎంత ముందుకు వెళ్తున్న పీల్చేది ఆక్సిజన్‌నే అని జీవించాల్సింది భూమ్మీదనేనని అందుకే భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిహెచ్ఎఫ్ సభ్యులు వేల్పుల వెంకటస్వామి, చంద్రగిరి కుమారస్వామి, సురేందర్, రవి పాల్గొన్నారు.

కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జన్నారం

కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల కోసం మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పొనకల్ మీడియా గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం, ఆ శాఖ జిల్లా అధికారులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మంచిర్యాల కార్మిక శాఖ అధికారి రామ్మోహన్‌రావు, ఉప సర్పంచ్ బాలసాని శ్రీనివాస్‌గౌడ్, వార్డ్ నెంబర్ బినవేని గంగన్న భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ముల్కాల ప్రభాకర్ పాల్గొన్నారు.

నేడు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-సిర్పూర్(టి)

సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశం కోసం విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నట్టు డీసీఓ పోలోజు బాలరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 8 కేంద్రాల్లో నేడు ప్రవేశ పరీక్ష నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఐదో తరగతిలో ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్షను జిల్లాలో 8 కేంద్రాలైన సిర్పూర్(టి) సాంఘీక సంక్షేమ బాలుర పాఠశాలలో 408 మంది, సిర్పూర్(టి) బాలికల గురుకుల పాఠశాలలో 408 మంది, కాగజ్‌నగర్ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో 227 మంది, ఆసిఫాబాద్ బాలుర పాఠశాలలో 408 మంది, గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో 224 మంది, ఆసిఫాబాద్ మోడల్ పాఠశాలలో 335 మంది, ఆసిఫాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో 240 మంది, ఆసిఫాబాద్ గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాలలో 312 మంది మొత్తం 2603 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్టు తెలిపారు. పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి ఒంటి గంట వరకు ఉంటుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 9:30 గంటలకే హాజరుకావాలని పేర్కొన్నారు. ఆధార్‌కార్డు, హాల్‌టికెట్, పరీక్షకు సంబంధించిన సామగ్రిని వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

తన భూమిని కబ్జా చేస్తూ తనపైనే కొందరు దౌర్జన్యం చేస్తున్నారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు రొడ్డ రాజేశం పేర్కొన్నారు. శనివారం సీసీసీ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో బాధితుడు వివరాలను తెలిపారు. తీగల్‌పహాడ్‌లోని సర్వేనెంబర్ 43/2అ లో సర్దార్ అజిత్ సింగ్‌కు చెందిన 1122 చదరపు గజాల భూమిని ఏప్రిల్ 2016లో కొనుగోలు చేసినట్లు పేర్కొన్నాడు. కానీ కొందరు భూమి వారిదని అనడంతో కోర్టులో కేసు వేయడం జరిగిందని తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో రొడ్డ రాజేశంకు చెందిన భూమిగా కోర్టు తీర్పు వచ్చినట్టు తెలిపారు. కోర్టు తీర్పును లెక్కచేయకుండా కౌన్సిలర్, మరో ముగ్గురు కలిసి తనపై దాడికి దిగారని, కులం పేరుతో దూషించి చంపేస్తానని బెదిరించినట్లు పేర్కొన్నారు. వారిపై ఏప్రిల్ 4 తేదిన కేసు వేశానని వాటిని కూడా లెక్క చేయకుండా తనకు సంబంధించిన భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. అట్టి నిర్మాణాలను ఆపాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాపై దౌర్జన్యం చేసిన వారిని శిక్షించి, కోర్టు తీర్పు ప్రకారం తన భూమిని తనకే ఇవ్వాలని కోరారు.

రీచ్ ఏర్పాటైనా

ఆగని అక్రమ ఇసుక దందా..!

మండలంలోని వేంపల్లి శివారు గోదావరిలో గత మార్చి 18న ఇసుక రీచ్ ప్రారంభించారు. దీంతో వారం పది రోజులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టినట్లే అని అందరూ భావిస్తున్న తరుణంలో గత పది రోజులుగా జిల్లా కేంద్రంలోని గోదావరి నుండి రాత్రులు అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. కలెక్టరేట్ కు కేవలం వందల మీటర్ల దూరంలో సాగుతున్న అక్రమ దందాను అరికట్టే వారులేకపోడంతో అక్రమార్కులు సొమ్ముచేసుకుంటున్నారు. మైనింగ్ అధికారులు రాత్రుళ్ళు గస్తీ వుంటూ అడపాదడపా వాహనాలను సీజ్ చేస్తున్నా, పోలీస్, రెవెన్యూ శాఖలు నిద్రావస్థలో ఉన్నాయని ఆరోపనులు ఉన్నాయి. దీంతో బుకింగ్స్ లేక వేంపల్లి ఇసుక రీచ్ వెలవెల బోతోంది.

- గోదావరి నుంచి అర్ధరాత్రి అక్రమ రవాణా
- కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో తవ్వకాలు
- బుకింగ్స్ లేక వెలవెలబోతున్న వేంపల్లి రీచ్
- ప్రజాధనం కొల్లగొడుతున్న అక్రమార్కులు
- మైనింగ్ శాఖ స్పందిస్తున్నా నిద్రావస్థలో ఇతర శాఖలు



నవతెలంగాణ-హాజీపూర్

మంచిర్యాల జిల్లాలో ఇసుక వాడకం పెరిగింది. జిల్లా కేంద్రంతో పాటు హజీపూర్, నస్పూర్, లక్షెట్టిపెట్, దండేపల్లి, మందమర్రి మండలాలకు ఇసుక సరఫరా కోసం హాజీపూర్ మండలంలోని వేంపల్లి శివారు గోదావరిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేశారు. ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అవసరం ఉన్న వారు "మన ఇసుక మన వాహనం" పోర్టల్‌లో బుక్ చేసుకుంటే ఒక రోజు వ్యవధిలో ఇసుక ఇంటి ముందు వుంటుంది. రీచ్ ఏర్పాటుకు ముందు ట్రాక్టర్‌ల ద్వారా అక్రమంగా ఇసుక తరలించే వారు. దీంతో వేంపల్లి గ్రామ పంచాయతీ సహకారంతో మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో రోడ్లు చదును చేసి గోదావరిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేశారు. మొదట్లో ప్రభుత్వ సెలవు దినాలు మినహా రోజు రెండు వందల నుండి మూడు వందల వరకు ట్రిప్‌లు బుక్ అయ్యేవి. దీనికి అనుకొని ఉన్న జిల్లా కేంద్రం గోదావరి నుండి అక్రమంగా ఇసుక తరళిస్తున్నారు.

జిల్లా కేంద్రంలో యథేచ్ఛగా అక్రమ రవాణా

వేంపల్లిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసిన పాత మంచిర్యాల గోదావరి నుండి నిత్యం వందల ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది. కలెక్టరేట్ కార్యాలయం వెనుకాలనే ఈ అక్రమ దందా సాగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. మైనింగ్ శాఖలో సిబ్బంది కొరత, పోలీస్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ దందా మూడు పూలు ఆరు కాయలుగా సాగుతోంది. అక్రమ ఇసుక రవాణా పై మైనింగ్ శాఖ సిబ్బంది అడపాదడపా రాత్రులు కూడా దాడులు చేస్తున్నారు. మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో జనవరి నుండి ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కేసులు 137 నమోదు చేసి రూ.14 లక్షల వరకు జరిమానా విధించారు. మైనింగ్ అధికారులు ట్రాక్టర్‌ను సీజ్ చేస్తే రు.5 వరకు జరిమానా వేస్తున్నారు. వెంటనే చెల్లించిన ట్రాక్టర్ యజమానులు మళ్ళీ అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. అధికారులు వేసే ఫైన్ కేవలం గంటల్లోనే సంపాదించుకోవచ్చు అనే ధోరణిలో ట్రాక్టర్ యజమానులు మైనింగ్ అధికారులను లెక్క జేయకుండ అధికార పార్టీ బడా నాయకుల అండ దండలతో అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నారు. ఈ తతంగం అంతా కలెక్టరేట్ ముందు నుండే యథేచ్ఛగా సాగుతోంది. జిల్లా కేంద్రంలో నిత్యం పోలీస్ గస్తీ వుంటున్న కానీ నగర ప్రధాన దారుల నుండే ఈ అక్రమ రవాణా సాగుతోంది.

గ్రామ పంచాయతీకి పెట్టుబడి వచ్చేనా..?

వేంపల్లి ఇసుక రీచ్ ఏర్పాటుకు రెండు కిలోమీటర్ల దూరం వరకు రోడ్డు కోసం భూ యజమానుల నుండి లీజు తీసుకొని రోడ్లు వేయించారు. రోడ్లు, నీటి ట్యాంకర్, సిబ్బంది ఇతరత్ర కోసం గ్రామ పంచాయతీ నుండి రూ.15 లక్షల వరకు ఖర్చు చేస్తే కానీ ఇసుక రీచ్ ఏర్పాటు కాలేదు. ఒక ట్రాక్టర్ ట్రిప్ ద్వారా గ్రామ పంచాయతీకి వంద రూపాయల రాయల్టీ రానుంది. రీచ్ ఏర్పాటైన మొదట్లో రెండు, మూడు వందల వరకు ట్రిప్‌లు వచ్చేవి. ఇప్పుడు రోజుకు కనీసం వంద ట్రిప్పులు కూడా రావడం లేదు. సెలవు దినాలు మినహా ఇతర రోజులలో కొన్ని రోజులు ట్రిపుల్ లేక రీచ్ మూసి ఉంచుతున్నారు. గతంలో ముల్కల్ల, గుడిపెట్‌లలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లకు రోజుకు మూడు నుండి ఐదు వందల వరకు ట్రాక్టర్ ట్రిప్పులు బుక్ అయ్యేవి. బుకింగ్స్ సర్వర్ ఎప్పుడు బిజీ వుండేది. ఇక్కడ రోడ్డు ఇతర మౌలిక వసతులు ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రస్తుతం రోజు వంద ట్రిప్పులు దాటడం లేదు. దీంతో వేంపల్లి జీపీ తరఫున పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత పోలీస్, రెవిన్యూ, మైనింగ్ శాఖలను అప్రమత్తం చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



నవతెలంగాణ-జన్నారం

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికరం అశోక్ అన్నారు. శనివారం మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ బుడగ జంగాల కాలనీలో పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలనిలు ఏర్పడి 15 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇక్కడి ప్రజలకు త్రాగునీరు, రోడ్లు విద్యుత్తు ఇతర కనీస అవసరాలు కూడా లేవన్నారు. ఈ కాలనిలను, అధికారులు పట్టించుకోవడం లేదని, కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందుతున్నారని అన్నారు. ఈ కాలనీలో నెలకొన్న సమస్యలపై ఈనెల 24వ తేదీన ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కాలనీవాసులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ, నాయకులు కొండగుర్ల లింగన్న, కూకటికారు బుచ్చయ్య మగ్గిడి జయ, సులోచన, పూస వెర్ల రాజన్న, భాగ్యలక్ష్మి, జోష్న, సుశీల పాల్గొన్నారు.

జన్మదినం సందర్భంగా సామాజిక సేవ



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్ జన్మదినం సందర్భంగా రాజ రమేష్ వారి మిత్ర బృందం శనివారం మందమర్రిలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మందమర్రి శ్రీపతి నగర్‌లోని నిరుపేద కుటుంబమైనా మూగల అరుణ కూతురు సింధూజ తన చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి ఇబ్బందిలో ఉన్నారని తెలుసుకున్న అక్కడి యువత డాక్టర్ రాజా రమేష్ బాబు జన్మదినంగా వారికి 25కిలోల బియ్యం,ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మందమర్రి సింగరేణి గ్రౌండ్‌లో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఆర్గనైజేషన్ సభ్యులు పొన్నం హరీష్, గడల రమేష్, రవి,తేజ, శ్రావణ్, కిషోర్, చందు, లక్ష్మణ్, గణేష్, జీఎస్ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఆకినపల్లి సురేష్, కిరణ్ కుమార్, ఉప్పులపు సురేష్, భూతగడ్డ రమేష్, పప్పు రాజు, ప్రకాశ్ పాల్గొన్నారు.

సింగిల్ విండో డైరెక్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని చింతగూడ సింగిల్ విండో డైరెక్టర్ లకావత్ సూరయ్య విద్యుత్ షాక్‌కి గురిఅయి శుక్రవారం మరణించగా, వారి కుటుంబానికి సింగిల్ విండో పాలకవర్గం ఆధ్వర్యంలో రూ.10,000 ఆర్థిక సాయం అందజేవారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ నాసాని రాజన్న, వైస్ చైర్మన్ కమ్మల విజయ ధర్మ మాట్లాడుతూ ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. డైరెక్టర్‌గా సూరయ్య రైతులకు చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు మామిడి జగన్, రాజన్న, ఉప్పు శ్రీనివాస్, నందు నాయక్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లెనిన్ జయంతి

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని సోమగూడెం(కె) పంచాయితీ పరిధిలోని ట్యాంక్ బస్తీలో శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లెనిన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సంకే రవి మాట్లాడుతూ దేశ సంపదకు సృష్టికర్తలుగా ఉన్న కష్టజీవులను దోసుకుంటూ కొంతమంది తమ సంపదను పోగేసుకోవడం వల్ల దేశ అభివృద్ధికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని పాలకులు ప్రజలను ఎలా గౌరవించాలో ఆచరణలో నిరూపించిన లెనిన్ మార్గం చాలా విలువైందన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా లెనిన్ నాయకత్వంలో దోపిడీలేని సోషలిస్టు రాజ్యాన్ని రష్యాలో అధికారంలోకి తీసుకురావడంతో పాటు ప్రజా పాలన ఎలా ఉండాలో నిరూపించారన్నారు. తన దేశం ఒక్కటే బాగుంటే సరిపోదని ప్రపంచంలోని అన్ని దేశాలు బాగుండాలని కోరుకుంటు ఇతర దేశాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలందిస్తామని ప్రకటించారన్నారు. భారత దేశం అభివృద్ధిలో రష్యా ముఖ్య భూమిక పోషించిందన్నారు. నేడు భారత దేశంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ మోడీ ప్రభుత్వం దేశ అభివృద్ధికి కృషి చెయ్యకుండా దేశ సంపదను కార్పొరేట్ సంస్థల అధిపతులకు కట్టబెడుతోందన్నారు. హిందుత్వ నినాదం పేరుతో హిందువులపై దాడులు చేస్తూ, రక్షణ లేకుండా చేస్తుందని, మతోన్మాదాన్ని పెంచి దేశాన్ని ముక్కలు చెయ్యాలని చూస్తుందన్నారు. భారత దేశంలో మనిషి శ్రమకు విలువనిచ్చే సోషలిస్టు రాజ్యాన్ని సాధించుకోవాలని ప్రజలకు సీపీఐ(ఎం) పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, నాయకులు రాజకుమారి, శ్రావణి, సుజాత, మద్దెల భానేష్, ప్రణయ్కుమార్, మహేష్, లక్ష్మి,శుశాంతి పాల్గొన్నారు.

ఘనంగా ఈదుల్ ఫితర్ వేడుకలు

- ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- పోలీసుల పటిష్ట భద్రత
- పలువురి ప్రముఖుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

శుక్రవారం నెలవంక దర్శనమివ్వడంతో దేశ వ్యాప్తంగా రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ముగించిన వేళ ఈదుల్ ఫితర్ జరపడం ఆనవాయితీ, రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా మత పెద్దలు రంజాన్ పర్వదినం మతసామరస్యాన్ని, ఆత్మీయతను, సోదరభావాన్ని, సేవాతత్పరతకు చిహ్నంగా జరుపుకుంటారని ఇస్లాం మత గ్రంథాల్లో పేర్కొన్నట్లు వారు తెలిపారు. అలాగే ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఈద్ ముబారక్ అని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని బాబాపూర్ రహదారికి వెళ్లే ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా



ఆసిఫాబాద్ ఈద్గాలో ప్రర్థనలు



ఆసిఫాబాద్‌లో రంజాన్ శుభాకాంక్షలు తెల్పుతున్న కోవ లక్ష్మి

ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మీ, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకోవాలనే ప్రభుత్వ ఆలోచన మేరకే ప్రతి కుటుంబానికి తోఫా అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పండుగను అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్ బీఆర్ఎస్ నాయకులు కోవ సాయినాథ్, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్లా, సలాం పాల్గొన్నారు.

పోలీసులు పటిష్ట బందోబస్తు

రంజాన్ పండుగను పురస్కరించుకొని డీఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పట్టణ సీఐ రాణా ప్రతాప్, ఎస్సైలు గంగన్న, రాజేశ్వర్, కానిస్టేబుల్ బందోబస్తులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు పోలీసులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

జన్నారం : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచి పవిత్ర స్థానాలు ఆచరించి, నూతన దుస్తులు ధరించి ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థన చేసిన అనంతరం ఒకరికొకరు అలాయి చేసుకున్నారు. ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఈద్గా అధ్యక్షులు మొహమ్మద్ రజాక్, ముస్లిం సోదరులు, ఫజల్ ఖాన్, పసియుల్లా మున్వర్ అలీ ఖాన్, కలిందర్ ఖాన్, మున్న మౌలానా, హజారుద్దీన్ వసీం పటేల్, లయాకత్ అలీ, ముజాఫర్ అలీ పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

తాండూర్ : ముస్లిం సోదరులు నెల రోజులు పాటు ఉపవాసదీక్షలు పాటించిన అనంతరం జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తాండూర్ జామ మసీద్ నుంచి తంగళ్ళపల్లి ఈద్గ చేరుకొని అందరు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామ మసీద్ ఇమామ్ అబ్దుల్ కరీం సాబ్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లింలు నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఈద్గా వద్ద మండలానికి చెందిన నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సాలిగామా బానయ్య, ఎంపీటీసీ సిరంగి శంకర్, దత్తాత్రేయ రావు, పెరిక రాజన్న, పెద్ద బోయిన చిన్నయ్య, సీఐ జగదీష్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఎస్సై సమ్మయ్య బందబస్త నిర్వహించారు.

సిర్పూర్(టి) : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని వేంపల్లి, లోనవెల్లి, మండలకేంద్రంలోని రెండు ఈద్గాల వద్ద ఉదయం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
4
ఆదివారం 23 ఏప్రిల్ 2023

దేవాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ అందజేత

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మద్దిమాడ గ్రామ యువతకు దేవాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా క్రీడాకారులకు దేవాపూర్ ఎస్సై విజయేందర్ క్రికెట్ కిట్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ యువతకు అన్ని రంగాల్లో రాణించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మల్లికార్జున్, యువకులు పాల్గొన్నారు.

మహంకాళీ జాతర పోస్టర్లు విడుదల

నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో వెలిసిన శ్రీ కనక దుర్గాదేవి, స్వయంభు శ్రీ మహంకాళీ ఆలయంలో మే 2న నిర్వహించనున్న మహంకాళీ జాతర ఏర్పాట్లను ఎస్ఐ ఎల్ భూమేష్ శనివారం పరిశీలించారు. అనంతరం జాతర వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవర వినోద్ మాట్లాడుతూ మహారాష్ట్ర చాంద మహంకాళీ తర్వాత రెండో చాంద మహంకాళీగా తెలంగాణ ప్రాంతంలో అంతటి ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి గాంచిందని తెలిపారు. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు. అమ్మవారి జాతర సందర్భంగా కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరానగర్ సర్పంచ్ దుర్గం తిరుపతి రాజ్యలక్ష్మి, ఆలయ అధ్యక్షులు మోడెం తిరుపతిగౌడ్, కమిటీ సభ్యులు భాస్కర్, నాగేంద్ర, వినయ్, హనుమంతు, పాల్గొన్నారు.

ఈసారి కూడా పార్టీ టికెట్ నాకే

- జాన్సన్ నాయక్ నా కొరకే పనిచేస్తాడు
- ఎమ్మెల్యే రేఖానాయక్

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ తనకే వస్తుందని, జాన్సన్ నాయక్ సైతం తన గెలుపు కొరకే పనిచేస్తాడని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఆసక్తికర వ్యాఖ్యాలు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని జామా మజీద్ దగ్గర ఎమ్మెల్యే రేఖానాయక్, జాన్సన్ నాయక్ ఎదురై ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ పార్టీ టికెట్ ఈసారి కూడా తనకే వస్తుందని జాన్సన్‌తో అనడం ఆసక్తిని కలిగించింది. టికెట్ కోసం పోటీ పడుతున్నట్టు బయట పలువురు ప్రచారం చేస్తున్న నాయకులంతా తనకొరకే పనిచేస్తారని రేఖానాయక్ అన్నారు.

టికెట్ రేసులో నేను ఉన్నాను : జాన్సన్ నాయక్

ఎమ్మెల్యే రేఖానాయక్ మాటలకు స్పందించిన జాన్సన్ నాయక్ విలేఖరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో వేలమంది కార్యకర్తలున్నారని అందులో తాను కూడా పార్టీ టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ఖానాపూర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురేస్తామని అన్నారు. వీరిద్దరి మాటలు పార్టీ కార్యకర్తల్లో ఆసక్తిని రేకెత్తించాయి.

సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గుడిహత్నూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని ఎమ్మెల్యే బాపురావు కొనియాడారు. మండలంలోని మూత్నూర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హజరయ్యారు. పూలమాలవేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాపురావు మాట్లాడుతూ అంబేద్కర్‌ను స్మరించుకొని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకువచ్చి దళితుల సాధికారతకు పాటుపడుతోందని అన్నారు. దళితబంధుతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. భారతదేశంలో అత్యంత ఎత్తైన 125 అడుగుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అవకాశం కలగటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్పగా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. వారి కీర్తికి గుర్తింపుగా హైదరాబాద్‌లో 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి ప్రభుత్వం గౌరవించిందన్నారు. అంబేద్కర్ ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమని అన్నారు. దురదృష్టవశాత్తు అంబేద్కర్‌ని ఒక ప్రాంతానికి, ఒక వర్గానికి చెందిన వాడిగా కొన్ని శక్తులు ప్రచారం చేసే విధంగా పనిచేస్తున్నాయని అన్నారు. వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. వారి చూపిన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బ్లూ ఆర్మీ సభ్యులు ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ కన్వీనర్ కరాడ బ్రహనంద్, పీఏసీఎస్ డైరెక్టర్లు ఫడ్ దిలిప్, సంగ అశన్న యాదవ్, సురేష్ ఘులే, మాజీ ఎంపీటీసీ జ్యోతి సిద్ధార్థ, కాంబ్లే సిద్ధార్థ, ముకుంద్, మాధవ్ వాగ్మారే, ధోండిబా, విశ్వాంబర్ బ్లూ ఆర్మీ సభ్యులు ఉన్నారు.

మార్కెట్‌లో అక్షయ తతీయ సందడి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అక్షయ తతీయను పురస్కరించుకొని జిల్లా కేంద్ర మార్కెట్లో శనివారం సందడి నెలకొంది. అక్షయ తతీయ రోజున బంగారం కొనాలన్న సెంటిమెంట్‌తో బంగారు దుకాణాలలో ప్రజలు బారులు తీరారు. ప్రజలతో జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతంలో గల బంగారు దుకాణాల్లో సందడి నెలకొంది. బంగారం ధరలు మండిపోతున్నా ప్రజలు వెనుకడుగు వేయకుండా అక్షయ తతీయ సందర్భంగా కొనుగోలు చేశారు. శనివారం బంగారం ధర భారీగా ఉన్నప్పటికీ జనం మాత్రం కొనుగోలు చేసేందుకు ఉత్సాహంగా దుకాణాల్లో బారులు తీరారు.

ఉపాధిలో సౌకర్యాల లేమి..!

- పని చేసే చోట కనీస సౌకర్యాలు కరువు
- పని చేస్తూనే ప్రాణాలు కోల్పోయిన దివ్యాంగ ఉపాధి కూలీ

నవతెలంగాణ-లక్ష్మణచాంద



ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు

అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది కేంద్ర ప్రభుత్వం తీరు. ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం సేద తీరడానికి నీడ లేక ఎండకు తాళలేకపోతున్నారు. కేంద్రం కూలీలకు పనులు కల్పిస్తున్నామని గొప్పగా చెబుతూ కనీస సౌకర్యాలు కల్పించక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తున్నామని చెప్పే పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలైంది. మండలంలోని నర్సాపూర్(డబ్ల్యూ)లో ఇటీవల దివ్యాంగ వికలాంగ కూలీ పడిగెల రవి(45) ఉపాధి పనులు చేస్తూనే కుప్పకూలిపోయాడు. స్థానిక చెరువులో ఉపాధి పనికి వెళ్లి పనిచేస్తున్న సమయంలోనే అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోయాడు. తోటి కూలీలు సాయం అందించే లోపే ప్రాణాలు వదిలాడు.

పనిచేసే చోట కనీస సౌకర్యాలు కరువు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005 ప్రకారం పనిచేస్తున్న చోట ఎండ తీవ్రతకు సేద తీరేందుకు టెంట్(చలువ పందిల్లు)ఏర్పాటు చేయాలి. అలాగే జనతా ఫ్రిజ్‌గా పిలువబడే రంజాన్‌లను ఏర్పాటు చేసి చల్లని నీరు అందుబాటులో ఉంచాలి. వడదెబ్బ నుండి తక్షణమే రక్షణ పొందేందుకు, పనిచేస్తున్నప్పుడు తగిలిన గాయాల నుండి ఉపశమనం కలిగేందుకు ప్రైమరీ మెడికల్ కిట్‌ను సిద్ధంగా ఉంచాలి. తక్షణ శక్తి కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. తీవ్ర అనారోగ్యం పాలైనప్పుడు అత్యవసర వైద్య సేవలను వినియోగించుకునే ఏర్పాటు చేయాలి. కాని ఉపాధి పనులు జరుగుతున్న చోట ఇవేమీ కల్పించడం లేదు. కనీస సౌకర్యాల కల్పనకు అధికారుల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఏ గ్రామంలోనూ కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవటంతో ఉపాధి కూలీల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకొని పనులు జరుగుతున్న చోట్ల సౌకర్యాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.



కూలీ మృతి చెందిన ఘటనా స్థలిని పరిశీలిస్తున్న ఎస్ఐ, ఏపీఓ(ఫైల్)

2016 నుండి కనీస సౌకర్యాలు కల్పించటం లేదు : ప్రమీల, ఏపీఓ

ఉపాధి కూలీలకు 2016 సంవత్సరం నుండి కనీస సౌకర్యాలు కల్పించటం లేదు. అందుకు సంబంధించిన ఎలాంటి వస్తు సామాగ్రి కూడా కేంద్ర ప్రభుత్వం అందించటం లేదు. ఇటీవల నర్సాపూర్(డబ్ల్యూ)లో వడదెబ్బతో మృతి చెందిన కూలీ కుటుంబానికి రూ.2లక్షల బీమా మంజూరవుతుంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు తీసుకుంటాం.

కనీస సౌకర్యాలు కల్పించాలి : మోహన్, ఉపాధి కూలీ, పొట్టపెల్లి(కె)



పనులు చేస్తే చోట కనీస సౌకర్యాలు కల్పించాలి. చలువ పందిళ్లు, చల్లని తాగు నీరు అందుబాటులో ఉంచితే కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గతంలో విదేశాల్లో పనిచేసే వాడిని, ప్రస్తుతం ఉన్న ఊరులో ఉపాధి పొందుతూ ఇక్కడే ఉంటున్నా.

వేసవి అలవెన్స్ ఇవ్వాలి : ఛాతిరి మహేందర్, ఉపాధి హామీ కూలీ



గతంలో వేసవిలో పని చేసే కూలీలకు తాగు నీటి కోసం అలవెన్స్, స్పెషల్ అలవెన్స్ ఇచ్చేవారు. ప్రస్తుతం ఎలాంటి అలవెన్స్ ఇవ్వడం లేదు. అలవెన్స్ తిరిగి ఇవ్వడం ప్రారంభిస్తే కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఖానాపూర్ నియోజకవర్గంలో పోటీ చేస్తా

- ఎన్ఆర్ఐ జాన్సన్ నాయక్ స్పష్టం

నవతెలంగాణ-జన్నారం

ఖానాపూర్ నియోజకవర్గం నుంచి తాను బరిలో ఉంటానని ఎన్ఆర్ఐ జాన్సన్ నాయక్ స్పష్టం చేశారు. శనివారం జన్నారం బండల కేంద్రానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి టికెట్ ఇచ్చే విషయమై పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, తాము అందరం బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం నుంచి తానే పోటీలో ఉంటానని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ ప్రచారం చేసుకోవటం ఆమె వ్యక్తగతం అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రతి నాయకునికి పోటీ చేసే అవకాశం ఉంటుందని, టికెట్ ఇచ్చే విషయం అధిష్టానం చూసుకుంటుందని తెలిపారు. ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే తమ లక్ష్యమని అన్నారు. ఖానాపూర్‌లో పోటీ చేస్తాననే ఈ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో విస్తతంగా పర్యటిస్తున్నానన్నారు. వేరే నియోజకవర్గంలో పోటీ చేసే విషయమే అయితే ఈ నియోజకవర్గంలో తిరగవలసిన అవసరం నాకేం ఉందని అన్నారు. అధిష్టానం తనకే టికెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పటిష్టత కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

ఘనంగా సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కుమురం భీమ్ భవన్‌లో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రదాన కార్యదర్శి బి.వెంకటనారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషిని దోపిడీ చేయని వ్యవస్థ కొరకు న్యూ డెమోక్రసీ అవిశ్రాంతంగా పోరాడుతుందని తెలిపారు. మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జన్మదినాన్నే పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి, అవమానలకు గురవుతుందని అన్నారు. నరేంద్ర మోడీ నినాదం సబ్‌కే సాత్ సబ్ కా వికాస్ ఒక మాటల గారడి మాత్రమేనని అందులో నిజం లేదని అన్నారు. ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో మన దేశం ఆకలిలో 107వ స్థానంలో పర్యావరణంలో 108వ స్థానం, పత్రిక స్వేచ్ఛలో 150 స్థానంలో ఉందని యూఎన్‌డీపీ వెల్లడించిన విషయాన్ని గుర్తు చేశారు. సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని నివేదిక వెల్లడించిందని తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తోందని మండిపడ్డారు. కార్మికులు, రైతులు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడి సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి, పీడీఎస్‌యూ నాయకులు హెచ్.నిఖిల్, నాయకులు దక్షిత్, శ్రీకర్ పాల్గొన్నారు.

ప్రేమపేరుతో యువతిని నమ్మించి మోసం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రేమ పేరుతో తనను లోబర్చుకుని నమ్మించి మోసం చేసిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆదివాసీ యువతి డీఎస్పీకి శనివారం ఫిర్యాదు చేసింది. ఆదివాసీ, దళిత సంఘాల నాయకులతో వచ్చి డీఎస్పీ ఉమేందర్‌కు తన గోడు వెళ్లబోసింది. బోథ్ మండలం బాబేర గ్రామానికి చెందిన షెడ్మకి విద్యాసాగర్ ఆదిలాబాద్ బ్యాంక్ ఆఫ్ బరోడాలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడని, వరుసకు మేనబావ అయ్యే అతను ప్రేమపేరుతో నమ్మించి మోసగించాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం మరో అమ్మాయితో ఎంగేజ్‌మెంట్ చేసుకుని వివాహం చేసుకోవడానికి సిద్ధమయ్యాడని వివరించింది తనకు అన్యాయం చేసినవాడిపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకుంది. అటు విద్యాసాగర్‌పై చీటింగ్ కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేసినట్టు డీఎస్పీ వెల్లడించారు. అంతేకాకుండా డిసిప్లేన్ యాక్షన్ తీసుకోవాలని సంబంధిత బ్యాంకు ఆఫ్ బరోడా బ్యాంకు మేనేజర్‌కు లేఖ రాశామని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

సమ్మర్ స్పార్కిల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లక్సెట్టిపేట్



సమ్మర్ స్పార్కిల్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కాంతయ్య అన్నారు. శనివారం పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాలలో 15 రోజుల సమ్మర్ స్పార్కిల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో ఉచిత విద్యను అందించడమే కాకుండా భవిష్యత్‌లో విద్యార్థులు సమాజంలో రాణించడానికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం మరువలేనిదన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి విద్యా వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు వివరించారు. అంతకుముందు వైస్ చైర్మన్ పోడేటీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు అదనపు అర్హతలు సాధించాలని సూచించారు. కార్పొరేట్ స్కూల్స్‌లో మాత్రమే అందుబాటులో ఉండి, విద్యార్థుల ప్రతిభ పాటవాలను గుర్తించే సమ్మర్ క్యాంపు ప్రోగ్రామ్స్ పేద విద్యార్థులకు అందుబాటులోకి రావడం గొప్ప విషయమన్నారు. అనంతరం ఆర్‌సీఓ స్వరూపరాణి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే సమస్యలను సైతం ఎదుర్కొనే సామర్థ్యాలు ఈ ప్రోగ్రామ్ ద్వారా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 15 రోజుల ఈ క్యాంపులో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ లలిత కుమారి మాట్లాడుతూ 200 మంది విద్యార్థులకు ఫోక్ ఆర్ట్స్, ఫైన్ ఆర్ట్స్, పబ్లిక్ స్పీకింగ్, యంగ్ లీడర్ షిప్‌లలో నైపుణ్యతను ప్రోత్సహించే విధంగా శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ వ్యాప్తంగా బోథ్, లక్సెట్టిపేట్‌లలో మాత్రమే ఈ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ అందుబాటులో ఉందన్నారు. గతంలో మున్సిపాలిటీకి నివేదించినట్లు పాఠశాల ఆవరణలో వర్మీ కంపోస్ట్ ఎరువు నిర్వహణకు అవసరమైన నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ కాంతయ్యకు సభా ముఖంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏంజెపీ ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, వనమాలై కల్చరల్ సొసైటీ నిర్వాహకులు విద్యార్థులకు ఈ ప్రోగ్రామ్ వలన కలిగే పలు ప్రయోజనాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



నిర్మల్: సాంప్రదాయ దస్తుల్లో చిన్నారు

నవతెలంగాణ-లక్సెట్టిపేట్

పవిత్ర రంజాన్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలు మసీదుల వద్ద ఉదయం ముస్లిం పెద్దల సమక్షంలో ప్రత్యేక నమాజ్‌లు చేశారు. ముల్కల గూడెం ఈద్గా వద్ద ముస్లిములు సామూహిక నమాజ్ నిర్వహించారు. అనంతరం మతాలకు అతీతంగా హిందూ ముస్లిములు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని పేదలకు దాన ధర్మాలు చేశారు. అదే విధంగా తమ పూర్వీకులను స్మరిస్తూ ఖబ్రస్థాన్ వద్ద నివాళులర్పించారు. పట్టణంలోని పలువురు ముస్లిములకు మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై లక్ష్మణ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

వాంకిడి : రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం ముస్లిములు ఉదయమే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే మండలంలోని గోయగావ్, బంబారా, బెండారా తదితర గ్రామాల్లో కూడా రంజాన్ పండుగను ముస్లిములు ఘనంగా నిర్వహించుకున్నారు.

దహెగాం : మండలంలోని ముస్లిములు శనివారం ఈదుల్ ఫితర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ నెల ప్రారంభం నుండి 30రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనల అనంతరం శుక్రవారం నెలవంక దర్శనమివ్వడంతో శనివారం ఉదయాన్నే గ్రామాల్లోని మసీదు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్‌ముబారక్ చెప్పుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



వాంకిడిలో...

రామకృష్ణాపూర్ : రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణ ఈద్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ముస్లిములు పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఈద్గాకు అవసరమైన మట్టిని ఇప్పించారని, ఈద్గా, ఖబ్రస్థాన్ శుభ్రతకు సహకరించిన మందమరి మున్సిపాలిటీ చైర్మన్ రాజు, క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ వెంకట్ నారాయణ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సుదర్శన్‌గౌడ్, 1వ వార్డ్ కౌన్సిలర్ పోగుల మల్లయ్య, టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి సంజయ్‌కుమార్ ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

బెజ్జూర్ : మండలంలోని మర్తిడి, కుకుడ, బెజ్జూర్, ఎలుకపెల్లి తదితర గ్రామాల్లో ముస్లిములు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకులు జావీద్ అలీ, శౌకత్ అలీ, చిప్పకుర్తి దేవాజీ, తంగడిపల్లి రాజేష్, అడ్డూరి రాజేష్, వెంకటేశ్, సోల్ల శంకర్ పాల్గొన్నారు.



దహెగాం



రామకృష్ణాపూర్



లక్సెట్టిపేట్